క్లుప్తంగా

రేషన్ గోడౌన్ తనిఖీ

రాజంపేట : మండల స్థాయి రేషన్ గోడౌన్‌ను జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ మంగళవారం తనిఖీ చేశారు. గోడౌన్‌కు సంబంధించి స్టాక్ రికార్డులను పరిశీలించారు. నిత్యావసర సరుకుల నాణ్యతను పరిశీలించారు. పట్టణంలోని మన్నూరు గ్రామానికి సంబంధించిన సర్వే నెంబరు 405, 486లను పరిశీలించి తహసీల్దార్ పీర్‌మున్నీకు తగు సూచనలు చేశారు. కూచివారిపల్లె గ్రామంలో నూతనంగా నిర్మితమవుతున్న రెవెన్యూ పెట్రోల్ ఫిల్లింగ్ స్టేషన్ పనులను ఆకస్మిక తనిఖీ చేశారు. మన్నూరు రేషన్‌షాపు(1139011)ను జేసీ సందర్శించి నిర్వహణ తీరు తెన్నులను అడిగి తెలుసుకొని, రికార్డులు పరిశీలించారు.

పాఠశాలకు ఫ్యాన్లు వితరణ

వీరబల్లి : మండలంలోని గడికోట పేరయ్యగారిపల్లిలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు అదే గ్రామానికి చెందిన నాయకుడు నాగూర్ రెడ్డి ఫ్యాన్లను వితరణ చేశారు. మంగళవారం 16 ఫ్యాన్లను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యోగేశ్వర్ రెడ్డికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా దాత మాట్లాడుతూ ఇదే పాఠశాలలో తాను చదివానని అందుకోసం తమవంతుగా విద్యార్థులకు ఉపయోగకరమైన వస్తువులను అందించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ



విద్యార్థుల తల్లిదండ్రులను విచారిస్తున్న సీడీపీఓ రాజమ్మ

సుండుపల్లె : మండల పరిధిలోని మడితాడు గ్రామంలోని నడిమి తురకపల్లి అంగన్‌వాడీ కేంద్రాన్ని సీడీపీఓ రాజమ్మ మంగళవారం తనిఖీ చేశారు. లబ్ధిదారులకు సరైన పౌష్టికాహారం అందడంలేదని నడిమి తురకపల్లి అంగన్‌వాడీ గ్రామ ప్రజలు ఫుడ్ కమిషనర్‌కు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఐసీడీఎస్ ప్రాజెక్ట్ సీడీపీఓ రాజమ్మ, సూపర్‌వైజర్ విజయలక్ష్మి గ్రామంలోని లబ్ధిదారులను విచారించగా అన్నీ అందుతున్నాయని వారు తెలియజేశారు. ఎం.వైష్ణవి అనే బాలిక తల్లి గుడ్లు కొన్ని పాడై పోయాయని చెప్పారు. తర్వాత ఎస్.షాహీనా కర్జూరాలు, చిక్కీలు చెడిపోతున్నాయని తెలియజేశారు. ఏడబ్ల్యూడబ్ల్యూ (సుజాత) అంగన్వాడీ కేంద్రానికి సమయానికి వస్తున్నారా లేదా అని పిల్లలను విచారించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారం కోసమే రీసర్వే

సిద్దవటం : మండలంలోని కడపాయపల్లె గ్రామ రైతులతో భూ సమస్యల పరిష్కారం కోసం రీ సర్వే నిర్వహిస్తామని తహసీల్దారు తిరుమల బాబు తెలిపారు. ఈ సందర్భంగా టక్కోలు గ్రామ సచివాలయంలో మంగళవారం రీసర్వేపై సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రైతుల భూములకు సంబంధించిన జాయింట్ ఎల్పీఎంలపై అవగాహన కల్పించామన్నారు. కుటుంబ తగాదాల వల్ల, భూసమస్యల వల్ల, సరైన డాక్యుమెంట్లు చూపించకపోవడం వల్ల, విస్తీర్ణ సమస్యల వల్ల, మరే ఇతర సమస్యల వల్ల 53 జాయింట్ ఎల్పీఎంలు ఏర్పడ్డాయన్నారు. దీంతో ప్రభుత్వం నుంచి వచ్చే ప్రోత్సహకాలు అందవని రైతులకు వివరించామన్నారు. వారి వద్ద నుంచి సరైన డాక్యుమెంట్లను చూపించి జాయింట్ ఎల్పీఎంలను, వేరు చేసి సింగిల్ ఎల్పీఎంలుగా మార్చుకునేందుకు మార్గదర్శకాలను ఇవ్వడం జరిగిందన్నారు. రెవెన్యూ శాఖ రీసర్వే బృందాలు రైతుల ఒప్పుకోలు మేరకు సర్వే చేసి సింగిల్ ఎల్పీఎంలుగా మార్చుకునేందుకు అవకాశం కల్పించడం జరిగిందని అన్నారు.

కళ తెచ్చేలా.. కళను బతికించేలా..

- వివాహ వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా కోలాట ప్రదర్శన
- నేర్చుకునేందుకు మహిళల మక్కువ
- గణేష్ చతుర్థి సందర్భంగా కోలాట కళాకారులకు డిమాండ్



కోలాటం వేస్తున్న కళాకారులు

రాజంపేట టౌన్ : కాలక్రమంలో వచ్చిన మార్పుల వల్ల సాంప్రదాయ కళలు చాలా వరకు అంతరించి పోయాయి. అలాగే ప్రజల్లోనూ ఎంతో మార్పు వచ్చింది. క్షణం తీరిక దొరికినా సెల్‌ఫోన్‌తో కాలక్షేపం చేస్తున్నారు. ఇలాంటి తరుణంలో సాంప్రదాయ కళ అయిన కోలాటంపై మహిళలు మక్కువ చూపుతున్నారు. పల్లె, పట్టణం అన్న తేడా లేకుండా అన్ని ప్రాంతాల్లోని మహిళలు, చిన్నారులు కోలాటం నేర్చుకొని తమ ప్రాంతాల్లో జరిగే ఉత్సవాల సందర్భంగా కోలాటాన్ని ప్రదర్శించేందుకు ఇష్టపడుతున్నారు. ప్రస్తుతం పండుగలు, జాతరలు, వివిధ ఉత్సవాల సందర్భంగా కోలాటం ఆకర్షణగా నిలుస్తుంది అంటే అతిశయోక్తి కాదనే చెప్పాలి. కోలాటంలో ప్రధానంగా వినిపించే పాటల్లో 'బుజ్జి బుజ్జి గణపయ్యా.. బొజ్జ గణపయ్యా'రఘుకుల తిలకా రారా.. నిన్నెత్తీ ముద్దులాడెదరా'ఇలాంటి ఆధ్యాత్మిక పాటలతో పాటు 'కట్టమీదపోయే అలకల సిలకా భలేగుంది బాలా', బాగుందమ్మా.. బాగుందమ్మ వంటి సాంప్రదాయబద్ధమైన జానపద పాటలతో పాటు సినిమా పాటలకు సైతం కోలాట ప్రదర్శనలు చేస్తున్నారు. కోలాటానికి సంబంధించి అనేక పాటలు మనసుకు ఉల్లాసాన్ని ఇస్తున్నాయి. ఇక ఈ పాటలకు కళాకారులు ప్రదర్శించే నృత్యం చూసేందుకు రెండుకళ్లు చాలవు అన్నట్లు ఉంటున్నాయి. కోలాటం పాటలు వింటూ కళాకారులు ప్రదర్శనలు ప్రజలను ఆనందడోల్లికల్లో ముంచెత్తుతున్నాయి.

వయోబేధం.. హోదాలు ఉండవు

ప్రస్తుతం వివిధ ప్రాంతాల్లోని మహిళలు కోలాటం నేర్చుకుంటున్నారు. అయితే కోలాటం నేర్చుకునే వారిలో పిల్లలే కాక పెద్దలు కూడా ఉంటున్నారు. అలాగే గృహిణులతో పాటు ఉద్యోగాలు చేసేవారూ ఉన్నారు. వయోబేధం, హోదాలు పక్కన పెట్టి కోలాట ప్రదర్శనలు చేస్తుండటం విశేషంగా చెప్పవచ్చు. ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల్లో పనిచేసే ఉద్యోగులు సైతం ఒంటిమిట్ట, తిరుమల బ్రహోత్సవాల సందర్భంగా కోలాట ప్రదర్శనలు చేసేందుకు వెళుతున్నారంటే కోలాటం పట్ల మహిళలకు ఉన్న ఆసక్తిని తెలియజేస్తుంది. క్షణం తీరిక లేని ఈ రోజుల్లో మహిళలు సమయం కేటాయించుకొని కోలాటం నేర్చుకుంటున్నారు. అలాగే పండుగలు, ఉత్సవాల సందర్భంగా నిత్యం ప్రత్యేకంగా సాధన చేస్తుండటం విశేషంగా చెప్పవచ్చు.

వివాహ వేడుకల్లో స్టేటస్ సింబల్ అయిన కోలాటం

ప్రస్తుతం వివాహ వేడుకల్లో కోలాటం స్టేటస్ సింబల్ అయింది. పెద్ద పెద్ద హోదాలు కలిగిన వారి వివాహాల్లో కోలాటం వేస్తూ వధూవరులను వేదికపై ఆహ్వానిస్తున్నారు. ఇందుకోసం వేలాది రూపాయిలు ఖర్చు చేసి ప్రత్యేకంగా కళాకారులతో కోలాటం ప్రదర్శన చేయిస్తున్నారు. మరికొంత మంది వధూవరులకు సంబంధించిన బంధువులే కోలాటం వేస్తూ వధూవరులకు వెల్‌కం చెబుతున్నారు. ఒకే డ్రెస్ కోడ్‌తో మహిళలు కోలాటం వేస్తున్నారు. డ్రెస్ కోడ్ సెలక్షన్‌పై కూడా మహిళలు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారంటే మహిళలకు కోలాటం పట్ల ఉన్న మక్కువను ఇట్టే తెలియజేస్తుంది.

చాలా హ్యాపీగా ఉంటుంది



మా వీధిలో ఆంటీ వాళ్లంతా కోలాటం వేస్తారు. నాకు కూడా కోలాటం నేర్పించారు. వినాయక చవితి పండుగ వస్తుందని నెల రోజుల నుంచి మేము కోలాటం వేస్తున్నాం. పండుగ రోజు, వినాయకుడి ఊరేగింపు రోజు మేము దారిపొడవునా కోలాటం వేస్తాము. అప్పుడు నాకు చాలా హ్యాపీగా ఉంటుంది.

- గగనసిరి, విద్యార్థిని, సరస్వతీపురం, రాజంపేట

పూర్వజన్మ సుకృతం



తిరుమల, ఒంటిమిట్ట బ్రహోత్సవాల సందర్భంగా మాకు కోలాటం వేసే భాగ్యం కలుగుతుంది. ఇది నిజంగా నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తాను. కోలాటం వల్లే స్వామివార్లకు దగ్గరగా ఉండే అవకాశం కూడా లభిస్తుంది. ఇది మాటల్లో వర్ణించలేనిది. కోలాటం వల్ల ఆయా ప్రాంతాల్లోని వారు ఒకచోట కలుస్తారు. అందువల్ల ఐక్యత భావం కలుగుతుంది.

- వెంకటసుబ్బమ్మ, ప్రభుత్వ ఉపాధ్యాయిని, రాజంపేట

భగవంతుడు కల్పించిన అవకాశం



నేను మా ప్రాంతంలోని మహిళలకు కోలాటం నేర్పిస్తాను. ఇదినాకు భగవంతుడు కల్పించిన అవకాశంగా భావిస్తున్నాను. నాకన్నా వయస్సులో పెద్దవారు సైతం నన్ను ఒక గురువుగా భావించి గౌరవిస్తారు. అలాగే మా గ్రామంలోని వారంతా నన్ను కోలాటం నేర్పించే గురువు అని అంటుంటారు. ఇదినాకు వెలకట్టలేని ఆనందాన్ని ఇస్తుంది.

- గాయత్రి, కోలాటం గురువు, తుమ్మల అగ్రహారం, రాజంపేట

లేఔట్ల క్రమబద్ధీకరణకు అవకాశం

రాజంపేట : పట్టణంలోని అనుమతులు లేని లేఔట్ల క్రమబద్ధీకరణ చేసుకునేందుకు ప్రభుత్వం అవకా శం కల్పించిందని, సంబంధీకులు సద్వినియోగం చేసుకోవాలని రాజంపేట మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ప్రభుత్వం జీఓను కూడా జారీ చేసిందన్నారు. ఈ ఏడాది జూన్ 30కి ముందు రిజిస్టర్ అయిన అనధికార ప్లాట్లు, లేఔట్లలు ఈ పథకం కిందికి వస్తాయన్నారు. తాజా ఉత్తర్వుల మేరకు రెగ్యులైజేషన్ చేసుకోవాలన్నారు. ముందుగా రూ.10వేలు చెల్లించి, దరఖాస్తు చేసుకోవాలన్నారు. జీఓ 134 ప్రకారం 45 రోజులలోపు చెల్లించిన వారికి పదిశాతం, తర్వాత చెల్లించేవారికి ఫీజులు ఐదుశాతం మేర రాయితీ ఉంటుందన్నారు. 14 శాతం ఓపెన్ స్పేస్ చార్జీలపై 50 శాతం రాయితీ ఇవ్వబడుతుందన్నారు. ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. క్రమబద్ధీకరణకు సంబంధించి ఫ్లెక్సీలను పురపాలక యంత్రాంగం ప్రధాన కూడళ్లు, సచివాలయాల వద్ద ఏర్పాటు చేశామని కమిషనర్ తెలియజేశారు.

స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులకు అభినందన

గాలివీడు : 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న గాలివీడు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ జాఫర్ హుస్సేన్ అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం వేడుకల్లో భాగంగా జిల్లా పోలీసు పరేడ్‌లో పాల్గొని ప్రతిభ కనబరచి డీఈఓ చేతులమీదుగా అభినందన పత్రం అందుకున్న లోహిత్, శ్రావణ్ కుమార్ గౌరీశంకర్, కరీం సాబ్, ఆయూబ్ ఐదుగురు విద్యార్థులను ప్రశంశించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దళితుల మనోభావాలు దెబ్బతీసేలా పంచాయతీ తీరు



దళితులకు వ్యతిరేకంగా నిర్మించిన ఆర్చ్‌ను ఎమ్మెల్యేకు చూపిస్తున్న వైస్ ఎంపీపీ అనుదీప్

నందలూరు(రాజంపేట) : నాగిరెడ్డిపల్లె మేజర్ పంచాయతీలో అన్ని విధాలుగా ప్రధాన భూమిక పోషించే దళితవాడలోని ప్రజల మనోభావాలు దెబ్బతీసే విధంగా నాగిరెడ్డిపల్లె మేజర్ పంచాయతీ వ్యవహారిస్తోందని మండల ఉపాధ్యక్షుడు, వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ నాయకుడు అనుదీప్ మంగళవారం విమర్శించారు. ముత్తు మారెమ్మ జాతర సందర్భంగా నాగిరెడ్డిపల్లెకు విచ్చేసిన రాజంపేట శాసనసభ్యుడు, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు ఆకేపాటి అమరనాథ్‌రెడ్డి దృష్టికి కూడా వివాదస్పదంగా మారిన ఆర్చ్ వ్యవహారాన్ని తెలియజేశామన్నారు. నందలూరు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఎదురుగా ఉన్న వీధిలో నుంచి నాగిరెడ్డిపల్లె దళితవాడకు ప్రజలు వెళ్లాల్సి ఉంటుందన్నారు. బ్రిటిషు కాలం నుంచి దళితవాడకు ఈ దారి కొనసాగుతోందన్నారు. ఇరుకు దారిగా మారిపోయిన పరిస్థితిలో ఇప్పుడు ఆర్చి నిర్మాణం చేపట్టడం మరింత ఇరుకుగా మారిపోతుందన్నారు. నాగిరెడ్డిపల్లె దళితవాడపై మేజర్ పంచాయతీకి ఎందుకంత ప్రేమ కలిగిందో తెలియడంలేదన్నారు. దళితవాడ ప్రజలు ఎవరూ ఆర్చ్ నిర్మితం చేయమని అడగలేదన్నారు. దళితవాడలో అనేక సమస్యలు ఉన్నాయని, వాటిని పరిష్కరించే దిశగా పంచాయతీ నడుచుకుంటే జనం హర్షిస్తారన్నారు. దళితవాడులో వాహనాలు వెళ్లలేని పరిస్థితి ఉందన్నారు. 108 వాహనం కూడా రాని పరిస్థితి, అలాగే మరే వాహనం వెళ్లాలన్న ఇబ్బందికర పరిస్థితులు నెలకొన్నాయి. దళిత ప్రజలకు వ్యతిరేక నిర్ణయాలు తీసుకోకుండా అభివృద్ధిపై దృష్టి సారించాలని ఆయన హితబోధ చేశారు. లేకుంటే న్యాయపరంగా పోవాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు.

సమాచార హక్కు చట్టంపై అవగాహన పెంచుకోవాలి

రాయచోటి : సమాచార హక్కు చట్టం-2005పై ప్రజలకు అవగాహన కల్పించే విషయమై ర్యాలీ నిర్వహిస్తున్నట్లు రాయచోటి సబ్ డివిజనల్ కో-ఆపరేటివ్ అధికారి ఎస్ఎండీ హబీబుల్లా అభిప్రాయపడ్డారు. మంగళవారం రాయచోటి పట్టణంలో సహకార శాఖకు సంబంధించిన ఉద్యోగుల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల సిబ్బంది, జిల్లా సహకార కేంద్ర బ్యాంకు రాయచోటి ఉద్యోగులు ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా హబీబుల్లా మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వ సంస్థల కార్యాలయంలో ఏమి జరుగుతుందో తెలుసుకునే హక్కు ఈ చట్టం కల్పించిందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు జవాబుదారీగా ఉండి ఈ చట్టం కింద దరకాస్తు చేసుకున్న పౌరులకు సమాచారం పరిమితులకు లోబడి ఇవ్వాల్సి ఉందని తెలిపారు. మట్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో అన్నమయ్య జిల్లా సహకార ఉద్యోగులు, సిబ్బంది సమావేశం నిర్వహించి చట్టంపై అవగాహన కల్పించారన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ రిజిస్ట్రార్ శ్యామ్ ప్రకాష్, డీసీఏఓ కార్యాలయం సూపరింటిండెంట్ కొండారెడ్డి, ఆడిటర్లు సంపత్, సురేష్‌బాబు, ఇష్రత్, ప్రకాష్, రఘునాథరెడ్డి, బ్యాంక్ చీఫ్‌మేనేజర్ గంగాధర్, సొసైటీ సీఈఓలు పాల్గొన్నారు.

పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

ఒంటిమిట్ట : పరిశుభ్రత పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని కడప జిల్లా పంచాయతీ శాఖ అధికారిణి రాజ్యలక్ష్మి అన్నారు. మంగళవారం మండలంలోని అన్ని పంచాయతీలలో పరిశుభ్రత కార్యక్రమాలు, స్వామిత్వ పథకం అమలు పరిస్థితిని తెలుసుకునేందుకు ఆమె ప్రత్యేక పర్యటన చేపట్టారు. ఈ సందర్భంగా గంగపేరూరు, చిన్నకొత్తపల్లి, ఇబ్రహీంపేట గ్రామాలను సందర్శించి స్థానిక పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా డీపీఓ మాట్లాడుతూ గ్రామాల్లో చెత్త సేకరణ రోజువారీగా జరగాలని పంచాయతీ సిబ్బందికి సూచించారు. స్వామిత్వ కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి సారించారు. ఈ పథకం క్రింద పంచాయతీలలోని ప్రతి ఇంటికి కొలతలు వేసి వాటి ఆధారంగా ప్రాపర్టీ కార్డులను యజమానులకు అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఈఓపీఆర్‌డీ ప్రసాద్, సౌజన్య, చంద్ర పాల్గొన్నారు.

ఆపస్ కార్యవర్గం ఎన్నిక

గాలివీడు : ఆపస్ మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షులు ఎం.నరసింహులు, ఉపాధ్యక్షుడు నాగేంద్ర బాబు తెలిపారు. మంగళవారం గాలివీడు ఆపస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మండల అధ్యక్షుడుగా మూడే రమేష్ నాయక్, ప్రధాన కార్యదర్శి బుక్కపట్నం రవీంద్ర బాబు, కోశాధికారి కె.రెడ్డయ్యను ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని ఉపాధ్యాయుల సమస్యల పట్ల రాజీలేని పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆపస్ జిల్లా కార్యదర్శి రవీంద్ర నాయక్, ఆపస్ సభ్యులు పాల్గొన్నారు.

వినాయక మండపాలకు అనుమతులు తప్పనిసరి

నందలూరు : వినాయకచవితి పర్వదినాన్ని పురస్కరించుకుని బహిరంగ ప్రదేశాలలో గణనాథునిమండపాలను ఏర్పాటు చేసుకునేందుకు పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని ఎస్ఐ మల్లికార్జునరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 27వ తేదీన వినాయక చవితి పండుగ సందర్భంగా గ్రామాలలో వినాయక విగ్రహాలను పెట్టుకోవాలనుకున్న ఆయా గ్రామాల ప్రజలు, ఉత్సవ కమిటీ సభ్యులు తమ ఆధార్‌కార్డులతో నందలూరు పోలీస్‌స్టేషన్‌కు వచ్చి అప్లికేషన్ తీసుకొని తగిన సమాచారం ఇచ్చి అనుమతి పొందాలని తెలియజేశారు.

వైఎస్ జగన్‌ను కలిసిన నాయకులు



రైల్వేకోడూరు అర్బన్: మాజీ ముఖ్యమంత్రితో కొరముట్ల శ్రీనివాసులు



వీరబల్లి: ఎమ్మెల్యే ఆధ్వర్యంలో వైఎస్ జగన్‌ను కలిసిన వీరబల్లి నాయకులు



ఓబులవారిపల్లె: వైఎస్ జగన్‌తో వక్ఫ్ బోర్డ్ మాజీ డైరెక్టర్



చిట్వేలి: జగన్‌ను కలిసిన మండల నాయకులు వెంకటరమణ

సాక్షి, నెట్‌వర్క్ : రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి సోదరుడు, రాజంపేట నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్ ఆకేపాటి అనిల్‌కుమార్‌రెడ్డి కుమారుని వివాహ రిసెప్షన్ వేడుకలో మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొన్నారు. వధూవరులకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్‌ను కలిసేందుకు పెద్దసంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తరలివచ్చారు. పలువురిని మాజీ సీఎం ఆప్యాయంగా పలుకరించారు. నియోజకవర్గాల్లో పార్టీ స్థితిగతులు, ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలను ఇన్‌చార్జులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు.

దివ్యాంగుల పింఛన్‌లు పునరుద్ధరించండి

పుల్లంపేట : మండలంలో తొలగించిన దివ్యాంగుల పింఛన్లను పునరుద్ధరించాలని ఎంపీడీఓ జయశ్రీని పుల్లంపేట విభిన్న ప్రతిభావంతుల సమైక్య సేవా సంఘం అధ్యక్షులు మల్లు సుబ్బనరసారెడ్డి, ఉపాధ్యక్షులు వాహిద్ కోరారు. మంగళవారం వారు ఎంపీడీఓ కార్యాలయంలో అధికారిని కలిసి తొలగించిన వారి జాబితాను అందజేశారు. అర్హత ఉన్న పింఛన్లు తొలగించడం అన్యాయం అని తమ ఆవేదనను తెలియజేశారు. ఎంపీడీఓ మాట్లాడుతూ సచివాలయాల వారీగా వివరాలు తీసుకొని ప్రభుత్వానికి పంపుతామని, ప్రతి ఒక్కరికి పింఛన్ అందేలా చూస్తామని ఆమె తెలియజేశారు.

విజ్ఞానమేళాకు ఆహ్వానం

తనందలూరు : కడప జిల్లా ప్రొద్దుటూరులో రాయలసీమ స్థాయిలో ఈ నెల 20, 21వ తేదీలలో జరిగే శ్రీ సరస్వతి విద్యాపీఠం కడప విభాగ్ స్థాయి జ్ఞాన విజ్ఞానమేళాకు ముఖ్య అతిథిగా శ్రీ సరస్వతి విద్యాపీఠం ఉపాధ్యక్షులు డాక్టర్ పసుపులేటి శంకర్‌ను ఆహ్వానించారు. కార్యక్రమంలో ప్రొద్దుటూరు మండల విద్యాధికారిణులు సావిత్రమ్మ, శోభారాణి, సరస్వతి విద్యాపీఠం అనంతపురం సమితి ఎగ్జిక్యూటివ్ అధికారి నరసింహులు తదితరులు పాల్గొంటారని పీఠం క్షైత్రిక ప్రముఖ్ సంజీవయ్య తెలిపారని శంకర్ అన్నారు.

సమాజ శ్రేయస్సు, శాంతి సాధనే మానవత ధ్యేయం

రాయచోటి టౌన్ : సమాజ శ్రేయస్సుతో పాటు ప్రపంచ శాంతి సాధనే మానవత సంస్థ ధ్యేయం అని అర్బన్ ఎస్ఐ విష్ణువర్ధన్, రాయచోటి డిప్యూటీ తహసీల్దార్ వంశీ, రిటైర్డ్ ఎంఈఓ పీసీ రెడ్డెన్నలు పేర్కొన్నారు. మంగళవారం రాయచోటిలో మానవత సంస్థ చైర్మన్ అరమాటి శివగంగిరెడ్డి, రాయచోటి అధ్యక్షులు అంకం రామచంద్రారెడ్డిల ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవత సంస్థ ప్రపంచ శాంతి కోసం, శ్రేయస్సు కోసం కృషి చేయడంతో పాటు సమాజం సేవ అందిస్తోందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ డీఈ విజయ్ కుమార్, వెంకటరమణ, ఆత్మీయ సహకార కమిటీ చైర్మన్ చింతం రెడ్డి వెంకట్రామిరెడ్డి, ఉపాధ్యక్షులు మురళీ మోహన్, మేకల శివారెడ్డి, బీపీ నాగయ్య, రామచంద్రారెడ్డి, మాజీ అధ్యక్షులు ఖాదర్ బాషా, భోజనపు శివకృష్ణ, హరినాథరెడ్డి, నరసింహారెడ్డి, బసిరెడ్డి, రత్నం, పోలంరెడ్డి విల్సావతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి


ఓబులవారిపల్లె : విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని మండల ప్రత్యేక అధికారి సహదేవరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని బాలుర వసతి గృహాన్ని వారు సందర్శించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మల్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు రుచికరమైన ఆహారం అందించాలని, సమయపాలన పాటించాలన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం రుచిచూసి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఈఓపిఆర్‌డీ రామ్మోహన్ రెడ్డి, ఎంఈఓ-2 రెడ్డయ్య, నిర్వాహకులు పాల్గొన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

పెనగలూరు : మండలంలోని కస్తూర్బా పాఠశాల హాస్టల్‌ను డాక్టర్ కౌశిక్ ఆధ్వర్యంలో వైద్య బృందం పరిశీలించారు. హాస్టల్‌లో ఉన్న పరిసర ప్రాంతాలను పరిశీలించి సిబ్బందితో పలు అంశాలపై చర్చించారు. అలాగే విద్యార్థులతో సమావేశమై ప్రతి విద్యార్థి పరిశుభ్రంగా ఉండాలని సూచించారు. భోజనం వండేటప్పుడు పరిసర ప్రాంతాన్ని శుభ్రంగా ఉంచుకొని వంటలు వండాలన్నారు. పలు విషయాలపై పాఠశాల ప్రిన్సిపల్ సుచరితతో వారు చర్చించి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది మస్తాన్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

జైళ్ల శాఖ పెట్రోల్ బంకుల్లో
ఏం జరుగుతోంది?

- కడప రేంజ్ డీఐజీ పరిధిలోని ధర్మవరం, బనగానపల్లి పెట్రోల్ బంక్‌ల్లో అవినీతి
- ధర్మవరం పెట్రోల్ బంకులో రూ.20 లక్షల అవినీతి వ్యవహారంలో నలుగురి చేతివాటం
- బనగానపల్లి పెట్రోల్ బంకులో రూ. 60 లక్షల మేర అవినీతి
- కర్నూలు డీఎస్‌డీ, బనగానపల్లి డిప్యూటీ జైలర్, ఓ హెడ్ వార్డర్ చేతివాటం



సాక్షి, టాస్క్‌ఫోర్స్ : జైళ్ల శాఖ కడప రేంజ్ డిఐజీ పరిధిలోని పెట్రోల్ బంకుల్లో అవినీతి తవ్వేకొద్దీ రోజురోజుకూ బయట పడుతోంది. పలువురు సిబ్బంది బంకుల్లోని సొమ్ము కాజేసినట్లు తెలుస్తోంది. ప్రధానంగా అనంతపురం జిల్లా ధర్మవరం పెట్రోల్ బంకు పరిధిలో అప్పటి డీఐజీ, అనంతపురం డీఎస్‌డీఓ, అక్కడ జైలర్‌గా పనిచేస్తూ బదిలీపై కడప కేంద్ర కారాగారానికి వచ్చిన మరో జైలర్, ధర్మవరం డిప్యూటీ జైలర్‌గా పనిచేస్తూ ప్రస్తుతం తాడిపత్రికి బదిలీపై వెళ్లిన డిప్యూటీ జైలర్ ఈ వ్యవహారంలో చేతివాటం ప్రదర్శించినట్లు తెలిసింది. సదరు డిప్యూటీ జైలర్ పెట్రోల్ బంకు నిర్వహణ ఛార్జ్ డీఎస్‌డీఓకు అప్పగించే క్రమంలో ఈ లొసుగులు బయటపడినట్లు తెలిసింది. రూ.20 లక్షల పెట్రోల్ బంకు డబ్బులు, 1.50 లక్షలు పీపీసీ (ప్రిజనర్స్ పార్టిసిపేషన్ క్యాష్) తక్కువగా ఉండడంతో డీఎస్‌డీఓ ఛార్జ్ తీసుకునేందుకు నిరాకరించారు. దీంతో ప్రస్తుతం వార్డర్‌లే పెట్రోల్ బంకు నిర్వహిస్తున్నారు. అప్పటి కీలక అధికారి పెద్ద మొత్తంలో డబ్బును తన అవసరాలకు తీసుకున్నట్లు ఆరోపణలున్నాయి.

ఆ అధికారి తీసుకున్న మొత్తం డబ్బు బంధువులు, వార్డర్స్ ఫోన్‌పేల రూపంలో చెల్లించినట్లు సమాచారం. డిప్యూటీ జైలర్ తాను చెల్లించాల్సిన డబ్బును చెల్లించకపోవడం, ఇతర కారణాలతో అప్పట్లో డిపార్ట్‌మెంట్ అతడిని డిస్మిస్ చేసింది. ఆ డిప్యూటీ జైలర్ వాడుకున్న మొత్తాన్ని ఎవరు కట్టాలో.. దిక్కుతోచక ఒక కమిటీని నియమించి కడప రేంజ్ డిఐజీ విచారణ జరుపుతున్నట్లు సమాచారం.

ఇక బనగానపల్లి మాటేమిటో..!

కడప రేంజ్ డిఐజీ పరిధిలో వున్న మరో పెట్రోల్ బంక్ బనగానపల్లిలో వుంది. ఈ పెట్రోల్ బంకులో రూ. 62 లక్షల మేరకు అవినీతి జరిగింది. ఈ అవినీతికి పాల్పడిన వారిలో ప్రధానంగా కర్నూలు డీఎస్‌డీఓతో పాటు, డిప్యూటీ జైలర్, ఓ హెడ్ వార్డర్ చేతివాటం ఉన్నట్లు తెలిసింది. ఇందులో డీఎస్‌డీఓకు అడిషనల్ ఎస్పీ ర్యాంక్‌తో పదోన్నతి కల్పించేందుకు రంగం సిద్ధమైంది. ఈ క్రమంలో బనగానపల్లి పెట్రోల్ బంకు వ్యవహారం బయటకు రాకుండా డీఎస్‌డీఓకు అనుకూలమైన ప్రస్తుత కీలక అధికారి తమ వంతు విచారణ జరగకుండా తొక్కిపెట్టినట్లు సమాచారం. ఐతే ఒక హెడ్ వార్డర్ బనగానపల్లిలోని పెట్రోల్ బంకు నిర్వహిస్తూ ఇటీవల ఆళ్లగడ్డకు బదిలీ అయ్యాడు. ఈ క్రమంలో బనగానపల్లి పెట్రోల్ బంకు అవినీతి బయటపడింది. ఆళ్లగడ్డలో రిపోర్ట్ చేసుకోవాల్సిన హెడ్ వార్డర్ ఉన్నతాధికారుల ఇబ్బందులతో వాడుకున్న డబ్బులను జీపీఎఫ్ ద్వారా డబ్బులను డ్రా చేసి రూ. 10 నుంచి 12 లక్షల మేరకు చెల్లించినట్లు సమాచారం. డిప్యూటీ జైలర్ తన పరిధిలో తాను వాడుకున్న మొత్తంలో రూ. 10 లక్షల మేరకు కట్టినట్లు సమాచారం. డీఎస్‌డీఓ పరిధిలో రూ.15 లక్షల మేర చెల్లించారు. మిగిలిన రూ. 23 లక్షలను హెడ్ వార్డర్‌ను చెల్లించాలని ఉన్నతాధికారులు ఒత్తిడి తీసుకుని రావడంతో తాను విచారణకు సిద్ధమని, అందరినీ బహిరంగంగా విచారించాలని పట్టుబట్టాడు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) కోర్ట్: రాజంపేట

I.P. No: 07 /2025

ముల్లపాటి ఈశ్వరరాజు S/o రామరాజు డి.నెం:1/73-బి కొత్తపల్లి గోవిందంపల్లి గ్రామం,పోస్ట్, ఓబులవారిపల్లె (మం), అన్నమయ్య జిల్లా . ..పిటిషనర్

V/s

1 పుల్లగంటి సుభాషిణి W/o పి.బాలనరసింహులు,హిందూ,వయస్సు :38 సం॥, డి.నెం:130,సాయిబాబా టెంపుల్, మంగంపేట అగ్రహారం, ఆర్.ఆర్ సెంటర్-2, ఓబులవారిపల్లె (మం),అన్నమయ్యజిల్లా.
2 ఇన్నెపు సుబ్బయ్య S/o ఆనెమ్మ, హిందూ వయస్సు 75 సం॥, డి.నెం: 1/49,గోవిందంపల్లి పోస్ట్, కొత్తపల్లి విలేజ్, ఓబులవారిపల్లె మండలం, అన్నమయ్య జిల్లా.
3 ఇన్నెపు శ్రీనివాసులు S/o సుబ్బయ్య, హిందూ,వయస్సు 47 సం॥, డి.నెం:1/50,గోవిందంపల్లి పోస్ట్, కొత్తపల్లి విలేజ్, ఓబులవారిపల్లె మండలం., అన్నమయ్య జిల్లా.
4 : ఇన్నెపు నరసమ్మ W/o సుబ్బయ్య, హిందూ, వయస్సు 68 సం॥, డి.నెం:1/49,గోవిందంపల్లి పోస్ట్, కొత్తపల్లి విలేజ్, ఓబులవారిపల్లె మండలం., అన్నమయ్య జిల్లా.
5 : నూకరాజు చంగమ్మ W/o ఈశ్వరయ్య, హిందూ, వయస్సు 65 సం॥, డి.నెం:1/4,గోవిందంపల్లి పోస్ట్, కొత్తపల్లి విలేజ్, ఓబులవారిపల్లె మండలం., అన్నమయ్య జిల్లా.
6 : మురగాని వెంకటేశ్వర్లు S/o వెంకటయ్య, హిందూ, వయస్సు 63 సం॥, డి.నెం:1/29,గోవిందంపల్లి పోస్ట్, కొత్తపల్లి విలేజ్, ఓబులవారిపల్లె మండలం., అన్నమయ్య జిల్లా.
7 సిరిగిరాజు శ్రీనివాసరాజు S/o బంగారు రాజు హిందూ, వయస్సు 43 సం॥, డి.నెం: 1/72, గోవిందంపల్లి పోస్ట్, కొత్తపల్లి విలేజ్, ఓబులవారిపల్లె మండలం., అన్నమయ్య జిల్లా.
8 : దండోజి బ్రహ్మయ్య ఆచారి S/o ఈశ్వరయ్య ఆచారి, హిందూ, వయస్సు 32 సం॥, డి.నెం:1/61, గోవిందంపల్లి పోస్ట్, కొత్తపల్లి విలేజ్, ఓబులవారిపల్లె మండలం., అన్నమయ్య జిల్లా.
9 : దక్షిరాజు కృష్ణంరాజు S/o చిన్నసుబ్బరాజు, హిందూ, వయస్సు 60 సం॥, డి.నెం:3/5, గోవిందంపల్లి పోస్ట్, సిరిగిరాచపల్లి విలేజ్, ఓబులవారిపల్లె మండలం., అన్నమయ్య జిల్లా.
10 : కంతం చంద్రరాజు S/o సుబ్బరామ రాజు,వయస్సు 61 సం॥, డి.నెం:3/9, గోవిందంపల్లి పోస్ట్, సిరిగిరాచపల్లి విలేజ్, ఓబులవారిపల్లె మండలం., అన్నమయ్య జిల్లా.
11 : దక్షిరాజు సుబ్రమణ్యంరాజు S/o చిన్నరామరాజు, హిందూ, వయస్సు 65, సం॥, డి.నెం:2/52, గోవిందంపల్లి పోస్ట్, విలేజ్, ఓబులవారిపల్లె మండలం., అన్నమయ్య జిల్లా.
12 : జగదలి సురేంద్రరాజు S/o వెంకటసుబ్బరాజు, హిందూ, వయస్సు 46 సం॥, డి.నెం:4/20, గోవిందంపల్లి పోస్ట్, శంకరాపురం విలేజ్, ఓబులవారిపల్లె మండలం., అన్నమయ్య జిల్లా.
13 : జగదలి చంద్రరాజు S/o వెంకటసుబ్బరాజు, హిందూ, వయస్సు 32 సం॥, డి.నెం:4/20, గోవిందంపల్లి పోస్ట్, శంకరాపురం విలేజ్, ఓబులవారిపల్లె మండలం., అన్నమయ్య జిల్లా.
14 : జగదలి రమేష్‌రాజు S/o శేషంరాజు, హిందూ, వయస్సు 38 సం॥, డి.నెం:4/26, గోవిందంపల్లి పోస్ట్, శంకరాపురం విలేజ్, ఓబులవారిపల్లె మండలం., అన్నమయ్య జిల్లా.
15 : యల్లటూరు సుబ్బరామరాజు S/o not known, హిందూ, వయస్సు 80 సం॥, డి.నెం:5/13, గోవిందంపల్లి పోస్ట్, కురుకుంట్ల గ్రామం, ఓబులవారిపల్లె మండలం., అన్నమయ్య జిల్లా.
16 : సిరిగిరాజు హైమావతి W/o శ్రీనివాసులురాజు , హిందూ, వయస్సు 50 సం॥ , గోవిందంపల్లి పోస్ట్, సిరిగిరాచపల్లి గ్రామం, ఓబులవారిపల్లె మండలం., అన్నమయ్య జిల్లా.
17 సిరిగిరాజు సుధాకర్ రాజు S/o సుబ్బరామరాజు, హిందూ, వయస్సు 43 సం॥,డి.నెం:3/10, గోవిందంపల్లి పోస్ట్, సిరిగిరాచపల్లి గ్రామం, ఓబులవారిపల్లె మండలం. అన్నమయ్య జిల్లా.
18: వెంకిరాజుచిన్న ఈశ్వరరాజు S/o పెద్దరామవ్వల రాజు, హిందూ, వయస్సు 55సం॥, డి.నెం:1/88, మాధవరం పోడు గ్రామం,యస్.ఉప్పరపల్లె పోస్ట్, రైల్వేకోడూరు మండలం, అన్నమయ్య జిల్లా.
19 :కంచిరాజు శ్యామలమ్మ W/o చెంగల్‌రాజు, హిందూ,వయస్సు 69 సం॥ డి.నెం:1/45,మాధవరంపోడు గ్రామం,యస్.ఉప్పరపల్లె పోస్ట్, రైల్వేకోడూరు మండలం, అన్నమయ్య జిల్లా.
20:అనంతరాజు బ్రహ్మయ్యరాజు S/o పిచ్చిరాజు, హిందూ, వయస్సు 58 సం॥, డి.నెం: 1/52, మాధవరంపోడుగ్రామం,యస్.ఉప్పరపల్లెపోస్ట్, రైల్వేకోడూరు మండలం, అన్నమయ్య జిల్లా.
21:కంబంపాటి మోహన్ కృష్ణ S/o .రామయ్య, హిందూ, వయస్సు 53 సం॥, డి.నెం:2/34, రాఘవరాజుపురం విలేజ్, పోస్ట్ ,రైల్వేకోడూరు మండలం, అన్నమయ్య జిల్లా.
22 : ఉప్పు శంకరయ్య S/o not known, హిందూ, వయస్సు 59 సం॥, డి.నెం:8/13,ఆపోజిట్ సాయికంప్యూటర్స్ ,నార్వనగర్, రైల్వేకోడూరు టౌన్, మండలం, అన్నమయ్య జిల్లా.
23:కొలారు మధుసూదన్ రెడ్డి S/o రామచంద్రారెడ్డి, హిందూ, వయస్సు 54 సం॥,డి.నెం:3/24, మంగంపేట పోస్ట్, అయ్యవారిరెడ్డిపల్లె గ్రామం,ఓబులవారిపల్లె మండలం, అన్నమయ్య జిల్లా.
24 : నంబేపల్లి చంద్రశేఖర్‌రాజు S/o వెంకటరాజు , హిందూ, వయస్సు 53 సం॥,డి.నెం:8/98, మాధవరంపోడు గ్రామం,యస్.ఉప్పరపల్లె పోస్ట్, రైల్వేకోడూరు మండలం,అన్నమయ్య జిల్లా.
25 : దక్షిరాజు రామచంద్రరాజు S/o వెంకటసుబ్బరాజు , హిందూ, వయస్సు 49 సం॥, డి.నెం:1/65, మాధవరంపోడు గ్రామం,యస్.ఉప్పరపల్లె పోస్ట్, రైల్వేకోడూరు మండలం,అన్నమయ్య జిల్లా.
26: దక్షిరాజు రమని W/o రెడ్డయ్యరాజు, హిందూ, వయస్సు 34 సం॥, డి.నెం:1/57, గోవిందంపల్లి పోస్ట్, కొత్తపల్లి విలేజ్,ఓబులవారిపల్లె మండలం, అన్నమయ్య జిల్లా.
27:యస్.చిరంజీవి S/o లేట్ యస్.దొరస్వామి హిందూ, వయస్సు 37 సం॥, డి.నెం: 22/809, రఘురామనగర్ కాలనీ,చిత్తూరు టౌన్,డిస్ట్రిక్ట్. ...రెస్పాండెంట్స్

నోటీసు

పైన తెలిపిన పిటిషనర్, పైన తెలిపిన రెస్పాండెంట్లు మీద తమను ఇన్సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమని కోరుతూ పై కోర్టులో ఐ.పి.నెం:07/2025 దాఖలు చేసి ఉన్నారు. ఇందుకు గాను ఎవరికైనా ఎలాంటి అభ్యంతరాలు ఉన్న యెడల 28-08-2025 తేదీన ఉదయం 10:30 గంటలకు స్వయంగా గానీ లాయర్ ద్వారా గాని హాజరై పవతి చేసుకొనవలెనని ఇందుమూలముగా తెలియపరచడమైనది.

// By order of the Court //

యం.వెంకట సుబ్బయ్య, కె.సుబ్బరాయుడు, అడ్వకేట్స్, రాజంపేట.